
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 7

కృష్ణా జిల్లా వార్తలు

శనివారం 5 అక్టోబరు 2024



ప్రయాణికులు.. కార్మికులు.. నా రెండు కళ్లు

ఆర్టీసీని ప్రగతి పథంలోకి తీసుకొస్తాం

- మరిన్ని కొత్త బస్సులు కొంటాం
- ఆర్టీసీ కొత్త చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ
- నేడు బాధ్యతల స్వీకారం



'ప్రయాణికులు, కార్మికులు నాకు రెండు కళ్లు. కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ.. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించడమే నా లక్ష్యం. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని నాకు అప్పగిస్తున్నారు. అయినప్పటికీ నూతన బస్సులు కొనుగోలు చేసి సంస్థను మరింత ప్రగతి పథంలోకి తీసుకొస్తాం..' అన్నారు ఆర్టీసీ కొత్త చైర్మన్ కొనకళ్ల నారాయణరావు. శనివారం సాయంత్రం విజయవాడలో బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు.. - మచిలీపట్నం టౌన్

ఆర్టీసీని లాభాల బాటలోకి తెస్తాం..

'రాష్ట్రంలో నాలుగు జోన్లలోని 129 బస్సు డిపోల్లో 10,939 బస్సులున్నాయి. వీటిల్లో 8,373 ఆర్టీసీ బస్సులు కాగా, మిగిలినవి హెయిర్ బస్సులు. 47 వేల - మిగతా 8లో


నేటి అలంకారం
శ్రీఅన్నపూర్ణాదేవి



ప్రణతులివే పంచముఖీ

రెండోరోజు ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు | ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచే అధికంగా..


ఆది దంపతుల నగరోత్సవం

ఉదయమంతా ఉత్సవాల వైభవం.. సాయంకాలం నగరోత్సవ వైభోగంతో ఇంద్రకీలాద్రి ముమ్మారు ముచ్చటపడి మురిసిపోతోంది. అమ్మకు ప్రీతికరమైన శుక్రవారం, వేదమయి గాయత్రీదేవి అలంకారం కావడంతో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. వేకువజాము నుంచే క్యూలైన్లు కిటకిటలాడాయి. ఎండ తీవ్రత కారణంగా భక్తుల రాకపోకల్లో హెచ్చుతగ్గులు కనిపించినప్పటికీ రాత్రి వరకూ రద్దీ కొనసాగింది.


క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు


ఇంద్రకీలాద్రిపై లేజర్ షో

(ఆంధ్రజ్యోతి-విజయవాడ/చిట్టినగర్) : శ్రీగాయత్రీదేవి అలంకారంలో కొలువుదీరిన కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి భక్తులు శుక్రవారం ఇంద్రకీలాద్రికి పోటెత్తారు. అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో విజయవాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా వచ్చారు. వేకువజాము నుంచి రద్దీ కొనసాగింది. తర్వాత ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తాకిడి తగ్గింది. తిరిగి సాయంత్రం నుంచి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన భక్తులు ఆలయానికి ఎక్కువగా వచ్చారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులు రాత్రి ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. ఆయా ప్రాంతాల నుంచి బయల్దేరి రాత్రికి నగరానికి చేరుకుంటున్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో నిద్రించి, తెల్లవారుజామున కృష్ణానదిలో స్నానాలు ఆచరించి క్యూల్లోకి వెళ్తున్నారు. ఉదయం 6 గంటల్లోపు దర్శనం చేసుకుని తిరిగి సొంత ప్రాంతాలకు పయనమవుతున్నారు. వీవీఐపీ, వీఐపీ దర్శనాలను కట్టడి చేస్తుండటంతో సామాన్య భక్తుల క్యూలు వేగంగా కదులుతున్నాయి. సాధారణ భక్తులతో పాటు భవానీమాలలు ధరించిన భక్తులు క్రమంగా పెరుగుతున్నారు.



కాంట్రాక్టు అధ్యాపకుల తిరుగుబాట

జీవో 110ను అమలు చేయాలని ఆందోళన

- రిజిస్ట్రార్ కక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు
- రెండు నెలల జీతాలు పెండింగ్ పెట్టి పాత జీతాలు
- ఎన్నికలకు ముందు టీడీపీ నాయకులను కలిసినందుకే..
- సమస్య పరిష్కరించకుంటే 15 నుంచి సమ్మెబాట
- కృష్ణా యూనివర్సిటీలో రచ్చకెక్కుతున్న వివాదాలు


అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : కృష్ణా యూనివర్సిటీలో వివాదాలు రచ్చకెక్కుతున్నాయి. ఎన్నికల సమయంలో టీడీపీ నాయకులను కలిశారనే నెపంతో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బందితో పాటు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల జీతాలను రెండు నెలలు ఇవ్వకుండా తొక్కిపెట్టారు. జీవో నెంబరు 110 ప్రకారం 2022, జూలై నుంచి కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు వారి సీనియారిటీని బట్టి జీతాలు పెంచాల్సి ఉండగా, కొర్రీలు పెడుతున్నారు. జూన్, జూలైలో కొంతమందికి పెంచిన జీతాలిచ్చి, మిగిలిన వారిని పక్కనపెట్టారు. అదేమని ప్రశ్నిస్తే.. మీరు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్నారని, ఎప్పుడు వెళ్లిపొమ్మంటే అప్పుడు వెళ్లిపోవాలని, ఈ నిబంధనలను పాటిస్తామని బాండ్లు ఇవ్వాలని రిజిస్ట్రార్.. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లపై ఒత్తిడి తెచ్చారు. రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలో లేనివిధంగా కృష్ణా వర్సిటీ అధికారుల తీరు ఉండటంతో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళనబాట పట్టారు.

110 జీవోను అమలు చేయకుండా..

యూనివర్సిటీల్లో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలు అదనంగా ఉంటే.. రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు బేసిక్‌పేమెంట్‌గా ఎంతమొత్తంలో వస్తుందో ఆ మొత్తాన్ని జీతంగా ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇచ్చింది. దీనిని వర్సిటీలో ఆలస్యంగా అమలు చేశారు. దీంతో పాటు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారి సీనియారిటీని బట్టి ఏడాదికి వెయ్యి రూపాయల చొప్పున ఇంక్రిమెంట్ కలిపి ఇవ్వాలని జీవోలో ఉంది. అయితే, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలు, ఇతర విభాగాలు, నూజివీడు పీజీ సెంటరులో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు 110 జీవోలో పేర్కొన్నట్టుగా ఇంక్రిమెంట్‌ను అమలు చేయకుండా నిలిపివేశారు. ఎన్నికల ఫలితాలొచ్చాక కొంతమంది ఎంపిక చేసుకున్న అధ్యాపకులకు ఇంక్రిమెంట్లతో కలిపి జీతాలు వేసి, మరికొంతమందికి నిలిపివేశారు. అదేమని ప్రశ్నిస్తే 'చూద్దాం.. చేద్దాం.' అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు.

కక్షతోనే..

ప్రొఫెసర్లు, కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది 72 మంది తమ సమస్యలు పరిష్కరించాలని, యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలను, పరిపాలనలోని లోపాలను అప్పట్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న కొల్లు రవీంద్రను, టీడీపీ నాయకులను కలిసి వివరించారు. దీంతో యూనివర్సిటీ అధికారులు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న అధ్యాపకులకు ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్‌ను ఇవ్వకుండా ఆపింది. కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఆగస్టు, సెప్టెంబరు జీతాలను నిలిపివేశారు. గతంలో ఇంక్రిమెంట్లు వేసిన వారికి సైతం కోతపెట్టి పాత పద్ధతిలోనే జీతాలు వేశారు. దీంతో ఈ అంశంపై కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లంతా శుక్రవారం యూనివర్సిటీలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆందోళనకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలని, 110 జీవోను అమలు చేయాలని నినదించారు.

ఈ నెల 15 నుంచి సమ్మె

ఆందోళనకు దిగిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు శుక్రవారం వీసీ ఆర్.శ్రీనివాసరావును ఆయన చాంబరులో కలిశారు. 110 జీవోను - మిగతా 8లో

వేద మాతకు వందనం





కొబ్బరికాయలు కొట్టే ప్రదేశం

నోటు ఇస్తేనే కాయ కొట్టేది!

ఆటోనగర్ : భక్తులు దుర్గమ్మ దర్శనానంతరం కొబ్బరి కాయ తామే స్వయంగా కొట్టాలని ఎంతో ఆశపడుతుంటారు. అయితే కొండకింద కొబ్బరికాయలు కొట్టే ప్రదేశం వద్దకు భక్తులు రాగానే కొందరు దళారులు కాయలను బలవంతంగా తీసుకుని వారే కొట్టేస్తూ.. డబ్బులు వసూళ్లు చేస్తుండటంతో భక్తుల నుంచి విస్మయం చెందుతున్నారు.



టెంట్లు లేక ఎండలోనే భోజనం చేస్తున్న భక్తులు

మండిన సూరీడు!

» అరకొర వసతులతో భక్తుల అవస్థలు

వన్‌టౌన్ : దుర్గగుడి అన్న ప్రసాద కేంద్రంలో అరకొర వసతులతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇరుకైన ప్రదేశంలో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికితోడు నగరంలో ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటడంతో ఎండ వేడిమికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. షామియానా వేసినప్పటికీ సరిపోకపోవటంతో భక్తులకు నీడ కరువైంది. భోజనాలు చేసే సమయంలో ఎండ వేడికి మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

రెండోరోజు ఆదాయం రూ.38.22 లక్షలు

వన్‌టౌన్ : దసరా ఉత్సవాల సందర్భంగా రెండోరోజు శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు రూ.38,22,105లు ఆదాయం వచ్చినట్టు ఈవో కేఎస్ రామారావు తెలిపారు. రూ.500 (3,117) టిక్కెట్ల ద్వారా రూ.15,08,500లు, రూ.300 (1,577) టిక్కెట్లు.. రూ.4,73,100లు, రూ.100 (3,724) టిక్కెట్లు.. రూ.3,72,400లు వచ్చినట్టు తెలిపారు. లడ్డూ ప్రసాద విక్రయాలు రూ.15 (12,425) 1,86,375లు, ఆరులడ్లు ప్యాకింగ్ రూ.100 (10,503) రూ.10,50,300లు, కుంకుమార్చన పూజ రూ.3000లు (4టిక్కెట్ల) రూ.12,000లు, కుంకుమార్చన రూ.5,000 (3) రూ.15,000లు వచ్చినట్టు తెలిపారు. చండీహోమం రూ.4వేలు (8టిక్కెట్ల) రూ.32వేలు, శ్రీచక్ర నవావరణార్చన రూ.3వేలు (27 టిక్కెట్ల) రూ.81,000లు, ఫొటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.3,190లు, తలనీలాలు రూ.40లు (2,206 టిక్కెట్ల) రూ.88,240లు లభించినట్టు ప్రకటనలో తెలిపారు.



దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరనాథ్

దుర్గమ్మ సేవలో ప్రముఖులు

వన్‌టౌన్ : దసరా మహోత్సవాలలో భాగంగా గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మను శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరనాథ్, మంత్రి టీజీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి భరత్

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ/చిట్టినగర్)

గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి భక్తులు శుక్రవారం ఆలయానికి పోటెత్తారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో విజయవాడతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

మెట్ల మార్గంలో భక్తుల రద్దీ

రాజగోపురం మెట్ల వైపు నుంచి వెళ్లే మార్గంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్నట్టుండి ఇక్కడ భక్తుల రద్దీ పెరుగుతోంది. ఆలయానికి పక్కన క్యూలైన్ల బారికేడ్లు ఉన్నాయి. కుంకుమార్చనల్లో పాల్గొన్న ఉభయదాతలను పూజల అనంతరం ఈ బారికేడ్ల మార్గంలో దర్శనానికి పంపుతారు. వాళ్లంతా ఆలయానికి వెనుక ఉన్న క్యూలో నుంచి దర్శనానికి వెళ్తారు. దీనికి పక్కనే ఈవో కార్యాలయం ఉంది. రాజగోపురం నుంచి మెట్లు దిగితే ఈవో కార్యాలయం వద్ద ఉన్న ద్వారానికి చేరుకుంటారు. ఈ గేటు నుంచి కొంతమంది భక్తులు ఉభయదాతలు ఉన్న క్యూలో కలుస్తున్నారు. ఇది కాకుండా పూజల్లో పాల్గొనే ఉభయదాతలను పూజలు నిర్వహించే మహామండపంలోని ఆరో అంతస్తుకు పంపడానికి రాజగోపురం వద్ద ఒక మార్గం ఉంది. ఇందులో నుంచి వెళ్లే వారు దర్శనానికి వెళ్లే ఉభయదాతల క్యూలో కలుస్తారు. అమ్మవారిని దర్శించుకుని బయటకు వచ్చిన తర్వాత శివాలయం వైపునకు వెళ్లాల్సిన కొంత మంది భక్తులు కుడి వైపునకు తిరిగి ఆలయం పక్క నుంచి రాజగోపురం వైపునకు వస్తున్నారు. దర్శనానికి వెళ్లాల్సిన భక్తులు ముందుకు కదల్లేక, బయటకు రావాల్సిన వారు రాలేక అక్కడే ఆగిపోతున్నారు. దీంతో ఇక్కడ రద్దీ ఎక్కువగా కనిపించి గందరగోళ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రద్దీని నియంత్రించలేక అక్కడి సిబ్బంది గేట్లు మూసివేస్తున్నారు. దేవదాయ శాఖ ఏర్పాటు చేసిన వాహనాల్లో పైకి వచ్చి వీవీఐపీ మార్గంలో దర్శనం చేసుకున్న వారు తిరిగి వెళ్లడానికి వీలుగా నటరాజస్వామి ఆలయం వైపు నుంచి తిరిగి ఓం మలుపు వద్దకు చేరుకునేలా మార్గం ఏర్పాటు చేశారు. అయినా ఈ కోటాలోని భక్తులు మాత్రం రాంగ్‌రూటులో మెట్ల వద్దకు వచ్చి అలజడిని సృష్టిస్తున్నారు.

దర్శన టికెట్ తీసుకున్న సీపీ దంపతులు

ఆయన జిల్లా పోలీసు బాస్. నిత్యం ఇంద్రకీలాద్రి బందోబస్తు పర్యవేక్షణలో ఉంటారు. ఎప్పుడైనా దర్శనం చేసుకునే వీలుంటుంది. వీవీఐపీ జాబితాలో ఉన్నా టికెట్ తీసుకుని దర్శనానికి వెళ్లారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు సతీమణితో కలిసి శుక్రవారం దుర్గమ్మ దర్శనానికి వచ్చారు. వీవీఐపీల దర్శనాల విషయంలో సామాన్య భక్తులకు ఎలాంటి అపోహలు లేకుండా, విమర్శలు రాకుండా రాజశేఖరబాబు ఆన్‌లైన్‌లో రెండు టికెట్లు తీసుకున్నారు. సాంప్రదాయ వస్త్రాల్లో ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. టికెట్‌ను వీవీఐపీ క్యూ వద్ద దేవదాయ శాఖ సిబ్బందితో స్కాన్ చేయించుకున్నారు. ఆ తర్వాత రాజగోపురం మెట్ల నుంచి దర్శనానికి వెళ్లారు. తాను దర్శనానికి వెళ్లాలనుకుంటే కచ్చితంగా టికెట్లు కొనుగోలు చేసి వెళ్తానని, తన వెంట వచ్చే వారికి టికెట్లు తీసుకుంటామని శరన్నవరాత్రులు ప్రారంభంకావడానికి ముందే వెల్లడించారు.



టిక్కెట్‌ను స్కాన్ చేయిస్తున్న సీపీ దంపతులు

ఉచిత క్యూలో మంత్రి రవీంద్ర

చిట్టినగర్ : ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఉచిత దర్శన మార్గంలో శుక్రవారం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయన వినాయకుడి ఆలయం నుంచి ఉచిత క్యూలో కాలినడక ఇంద్రకీలాద్రిపైకి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ అధికారులకు ఆయన అమ్మవారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ మంత్రి మాట్లాడారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. క్యూలో వస్తున్నప్పుడు ఏర్పాట్లపై భక్తులను ఆరా తీశారు. భక్తులకు సేవ చేస్తున్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల వలంటీర్లను అభినందించారు.



శృంగేరీ మఠం సమీపంలో లడ్డూ ప్రసాదం తయారు చేస్తున్న సిబ్బంది

దుర్గమ్మకు అత్యంత ప్రీతిపాత్రం

బూందీ లడ్డూ ప్రసాదం

మూడు తరాలుగా అమ్మవారి లడ్డూ ప్రసాదానికి ఎంతో విశిష్టత ఉంది. అమ్మవారి మహాప్రసాదంగా భావించే బూందీ లడ్డూ ఎంతో మధురమైనదని, దీనిని ఆస్వాదించటంతోనే ఎంతో ఆధ్యాత్మిక భావన కలుగుతుందని ఆలయ ముఖ్య అర్చకులు రంగావఝ్జుల శ్రీనివాస శాస్త్రి చెబుతున్నారు. మూడుతరాల నుంచి లడ్డూ ప్రసాదం అమ్మవారికి నైవేద్యంగా పెట్టి భక్తులకు విక్రయిస్తున్నట్టు చెప్పారు. ప్రసాదం తయారీ.. వివరాలు ఆయన మాటల్లోనే..

(వన్‌టౌన్) : రాష్ట్రంలోనే ప్రసిద్ధ ఆలయంగా దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కనకదుర్గమ్మకు నివేదించిన లడ్డూ ప్రసాదానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. తీపి బూంది, బెల్లం కలిపిన అన్నం, పులిహోర తదితరాలు దుర్గమ్మకు అత్యంత పీత్రిపాత్రం. అందుకే దుర్గమ్మ భక్తులు లడ్డూ ప్రసాదాన్ని అపురూపంగా.. ఎంతో పుణ్యంగా భావిస్తారు. లడ్డూ ప్రసాదాలను దసరా ఉత్సవాల సమయంలో, భవానీ దీక్షల విరమణ సమయంలో లక్షల్లోనే తయారు చేస్తుంటారు. దసరా మహోత్సవాల సందర్భంగా అధికారులు సుమారు 27 లక్షల లడ్డూలను విక్రయానికి సిద్ధం చేస్తున్నారు. అమ్మవారికి నిత్యం దద్ధోజనం, కట్టుపొంగలి, చక్రపొంగలి, పులిహోర, కేసరి, పూర్ణాలు, గారెలు, అరిసెలు, తదతర పలురకాల ఆహార పదార్థాలు నైవేద్యంగా పెడుతుంటారు. చక్రపొంగలి, లడ్డూ, పులిహోర ప్రసాదాలను భక్తులకు విక్రయిస్తుంటారు.

లడ్డూ తయారీ ఇలా..

లడ్డూ ప్రసాదాల కోసం ప్రత్యేక దిట్టం తయారు చేయబడుతుంది. లడ్డూ 80 గ్రాముల బరువుంటుంది. ఒక కళాయికి 516 లడ్డూలు తయారు చేస్తారు. వీటిలో 6 కేజీల నెయ్యి, 10 కేజీల శనగపిండి, 20 కేజీల పంచదార, 750 గ్రాముల జీడిపప్పు, కిస్‌మిస్ లేదా ఎండుద్రాక్ష 500 గ్రాములు, యాలకులు 75 గ్రాములు, జాజికాయ 15 గ్రాములు, పచ్చకర్పూరం 15 గ్రాములు చొప్పున దిట్టంగా ఎండోమెంట్ శాఖ నిర్ణయించింది. 2009కి ముందు 30 కేజీల పంచదార, 500 గ్రాముల జీడిపప్పు, 15 కేజీల శనగపిండిని వినియోగించేవారు. నాణ్యత తక్కువగా ఉందని దిట్టంలో మార్పులు తెచ్చిన తరువాత లడ్డూ ప్రసాదాల వినియోగం బాగా పెరిగింది. సాధారణ రోజుల్లో రోజుకు సుమారుగా 40 వేల లడ్డూ ప్రసాదాన్ని విక్రయిస్తారు. తిరుమల లడ్డూ ప్రసాదం తరహాలోనే కనకదుర్గమ్మ ఆలయంలో లడ్డూకు అంతే ప్రాధాన్యత ఉంది.

దుర్గమ్మ దివ్య ప్రసాదం..

లడ్డూ తయారీకి వంటశాలలో ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. లడ్డూ ప్రసాదాలను ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగిస్తుంటారు. ఏఈవోల పర్యవేక్షణలో ముడి పదార్థాలను తెచ్చి దిట్టం ప్రకారం బూందీని తయారు చేస్తారు. బూంది తయారు కాగానే అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొత్తం రాశిలో కలుపుతారు. దీంతో అది దివ్య ప్రసాదంగా మారుతుంది. సాధారణ రోజుల్లో రోజుకు 80 మంది చొప్పున లడ్డూలను తయారు చేస్తారు. దసరా సమయంలో మూడు షిఫ్టుల్లో మొత్తం 250 నుంచి 300మంది పనిచేస్తారు. ప్రసాదాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటారు. లడ్డూ బరువు 80 గ్రాములు ఉండేలా చూస్తారు.

రూ. 5 నుంచి రూ.15కు పెరిగిన ధర

తొలుత లడ్డూ ధర రూ.5లుగా ఉండేది. చాలకాలం తరువాత రూ.10లు మార్చారు. లడ్డూ దిట్టం పెరగటం, తయారీ విషయంలోను, ధరల పెరుగుదల కారణంగా రూ.15లు చేశారు.

కొండ ఎక్కిన ఉత్సవ కమిటీ

» ఈవోతో సమావేశం » సదుపాయాల చిట్టా విప్పిన సభ్యులు

విజయవాడ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : శరన్నవరాత్రి మహోత్సవాల నిర్వహణకు సంబంధించి దేవదాయ శాఖ ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ శుక్రవారం ఇంద్రకీలాద్రి పైకి వచ్చింది. మొత్తం 53 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. వారిలో కొంతమందితో ఈవో రామారావు తన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. కొద్దిసేపు జరిగిన సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు తమకు చేయాల్సిన సదుపాయాల గురించి ఆయనకు వివరించినట్టు తెలిసింది. కొండ మీద వాహనాల రద్దీ తగ్గించడానికి పోలీసు, రెవెన్యూ శాఖలు వీవీఐపీ వాహన పాస్‌లను రద్దు చేశాయి. ఒక్క ప్రొటోకాల్ జాబితాలో ఉన్న కొద్ది వాహనాలకు మాత్రమే ఈ పాస్‌లు ఇచ్చారు. ఆలయ సిబ్బందికి సంబంధించిన ద్విచక్ర వాహనాలను మాత్రమే ఘాట్‌రోడ్డులోకి అనుమతిస్తున్నారు. ఆవిధంగా తాము ద్విచక్ర వాహనాలపై కొండపైకి వచ్చేందుకు వీలుగా పాస్‌లు ఇవ్వాలని ఈవోను కోరినట్టు తెలిసింది. దీనితోపాటు కుటుంబసభ్యులను దర్శనాలకు తీసుకొచ్చేందుకు ప్రత్యేక పాస్ ఇవ్వాలని అడిగినట్టు విశ్వసనీయ సమాచారం. కమిటీ సభ్యులు కూర్చునేందుకు చాంబర్లను కోరినట్టు తెలిసింది. ఈ కోరికల చిట్టా విన్న అనంతరం ఈవో పరిశీలిస్తానని సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. వారిని ఉత్సవ కమిటీ సభ్యులుగా గుర్తించడానికి ఒక గుర్తింపును ఇచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యుల కుటుంబసభ్యులను తప్ప ఇతరులను ఎవరినీ దర్శనాలకు ప్రోత్సహించవద్దని ఈవో సూచించినట్టు సమాచారం. కొండపైకి వచ్చిన ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్న అనంతరం రాజగోపురానికి వెళ్లే ఖాళీ ప్రదేశంలో కూర్చుని ఉన్నారు. కొంతమంది సభ్యులు తొలి రోజు నుంచే నానా హంగామా చేయడం మొదలుపెట్టారు.

ఉత్సవాల్లో సైబర్ అవగాహన

విజయవాడ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : పెట్టుబడి పెట్టండి రెట్టింపు ఆదాయం పొందండి. మీ పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయి, విచారణకు రండి.. ఇవన్నీ సైబర్ నేరాల్లో భాగాలు. ఈ నేరాల్లో అనేకమంది లక్షలాది రూపాయలను కోల్పోతున్నారు. బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నా కేసులు పెరుగుతున్నాయి తప్ప రికవరీ పెద్దగా ఉండడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం ద్వారానే వాటికి అడ్డుకట్ట వేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఇందుకోసం వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. క్యూలైన్ ప్రారంభమయ్యే వినాయకుడి ఆలయం వద్ద, స్నానపు ఘాట్లు, కేశఖండన శాలతోపాటు దుర్గా ఘాట్, కుమ్మరిపాలెం వైపున భారీ సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. శరన్నవరాత్రులకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలామంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తుంటారు. వారికి కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు ఆయా నేరాలు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాల అన్న అంశాలను వివరిస్తూ విజిటింగ్ కార్డులు పంపిణీ చేయాలని భావించారు. ఇలా చేయడం వల్ల ప్రజల్లో ఎంతోకొంత అవగాహన పెరుగుతుందన్న భావనలో పోలీసులు ఉన్నారు.



దుర్గగుడి ప్రాంతంలో సైబర్ క్రైమ్ బ్యానర్

ప్రయాణికులు.. కార్మికులు.. నా రెండు కళ్లు

(7వ పేజీ తరువాయి)

మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఆర్టీసీ రోజుకు 35 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. ఈ సంస్థను నష్టాల నుంచి బయటవేసేందుకు ప్రయత్నం చేస్తాను. వర్షం వస్తే ముంపునకు గురయ్యే బందరు బస్టాండ్ అభివృద్ధి చేస్తాం. తాను ఎంపీగా ఉన్నప్పుడు తన నిధుల నుంచి రూ.20 లక్షలతో బస్టాండ్‌లో వైఫై సౌకర్యం కల్పించాను. మెరక చేసేందుకు మరో రూ.10 లక్షలు ఇచ్చాను.' అని కొనకళ్ల తెలిపారు. కొన్ని ఆర్టీసీ డిపోలు శిథిలావస్థకు చేరిన అంశంపై 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. డిపోల్లో ప్రయాణికులకు కావాల్సిన వస్తువులు విక్రయించేందుకు ప్రయత్నిస్తామన్నారు.

కార్మిక సంఘాలతో జేఏసీ

'ఇప్పటికే కొన్ని డిపోల్లో దూరప్రాంత ప్రయాణికులకు విశ్రాంతి గదులున్నాయి. వాటిని మరింత మెరుగుపరుస్తాం. విధి నిర్వహణలో మృతిచెందిన కార్మికుల బిడ్డలకు కారుణ్య నియామకాలు కల్పించే అంశంపై సముచిత నిర్ణయం తీసుకుంటాం. తొలుత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ఆర్టీసీ బాగోగులపై చర్చిస్తాం. వివిధ కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తాం.' అని కొనకళ్ల స్పష్టం చేశారు.

పటిష్టంగా డయల్ యువర్ డీఎం

'ప్రయాణికులు తమ సమస్యలు చెప్పుకొనేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని మరింత చేరువగా తీసుకెళ్తాం. 'ఆర్టీసీ ప్రజల సంస్థ, ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం..' అనేదే మా నినాదం. నేను ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి చంద్రబాబు ఈ పదవి ఇచ్చారు. బాధ్యతగా దీనిని నెరవేరుస్తాను. నాలుగు జోన్లలో పర్యటించి ఆయా జోన్లలో ఉండే సమస్యలను తెలుసుకుంటాను. ఆర్టీసీ ప్రధాన కార్యాలయం మచిలీపట్నానికి చాలా దగ్గర్లో ఉండటం వల్ల అందరికీ అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తా. అధికారులు, ప్రయాణికులు, రిటైర్డ్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకుని ఆర్టీసీని నష్టాల నుంచి బయటకు తెచ్చేందుకు ప్రయత్నిస్తా. ఉద్యోగులు, విద్యార్థులకు ఆర్టీసీ సర్వీసులు అందుబాటులో ఉండేలా చేస్తా. యాత్రికులు, పెళ్లిళ్ల వంటి వేడుకలకు ప్రత్యేక సర్వీసులు అందిస్తా. ఎవరికి ఏ సమస్య ఉన్నా నేరుగా తనతో మాట్లాడవచ్చు.' అని కొనకళ్ల స్పష్టం చేశారు.

వైభవంగా నగరోత్సవం

లబ్బీపేట : దసరా నవరాత్రి ఉత్సవాల్లో రెండవ రోజు నగరోత్సవం వైభవంగా జరిగింది. పల్లకిలో ఆదిదంపతులు ఊరేగుతూ భక్తులకు కన్నుల పండుగగా దర్శనమిచ్చారు. నగరోత్సవం జరుగుతున్న సమయంలో కొండ కింద నుండి పై వరకు క్యూలైన్లో ఉన్న భక్తులు ఈ సమయంలో ఆదిదంపతులను దర్శించుకోవడం అని పరవశించారు.

న్యూస్ బాక్స్



ఎండీయూ వాహనంపై యథావిధిగా జగన్మోహన్ రెడ్డి ఫొటో

ఎండీయూ ఆపరేటర్

స్వామి భక్తి!

» జగన్ బొమ్మతోనే రేషన్ పంపిణీ

రెడ్డిగూడెం : కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు మాసాలు దాటినా కొందరు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై స్వామి భక్తిని చాటుకుంటునే ఉన్నారు. రెడ్డిగూడెం శివారు రామవాపురం గ్రామంలో ఏపీ 39 టిక్యూ 7073 నెంబరు రేషన్ సరఫరా వాహనంపై జగన్ రెడ్డి ఫొటో పెట్టి ఎండీయూ ఆపరేటర్ బియ్యం సరఫరా చేస్తున్నాడు. వైసీపీ రంగులు సైతం వాహనంపై దర్శనమిస్తున్నాయి. అడిగే వారు లేక పోవడంతో కొందరు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కాంట్రాక్టు అధ్యాపకుల తిరుగుబాట

(7వ పేజీ తరువాయి)

అమలుచేస్తూ తమకు 2022, జూలై నుంచి రావాల్సిన ఇంక్రిమెంట్‌ను ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలపై రిజిస్ట్రార్ శోభన్‌బాబును కలిశామని, గంటల తరబడి తన చాంబరులో నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించకుంటే ఈ నెల 15 నుంచి సమ్మెబాట పడతామని వారు తెలిపారు. స్పందించిన వీసీ.. ప్రస్తుతం రిజిస్ట్రార్ సెలవులో ఉన్నారని, ఆయన వచ్చాక అన్ని అంశాలపై చర్చించి, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళనను విరమించారు.

కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మార్పు

వర్శిటీలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌ను ఈనెల 3న మార్చారు. ఇప్పటివరకు కిరణ్‌కుమార్ అనే ప్రొఫెసర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా వ్యవహరించారు. రిజిస్ట్రార్‌కు, అయనకు మధ్య విభేదాలు రావడంతో కిరణ్‌ను బాధ్యతల నుంచి తప్పించినట్లు అధ్యాపకులు చెబుతున్నారు. మరో అధ్యాపకుడిని ఆగమేఘాలపై నియమించడం వెనుక ఏదో మతలబు ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

హామీల అమలుకు నివేదికలివ్వండి

» కృష్ణా కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు మచిలీపట్నం పర్యటనలో ఇచ్చిన హామీలను అమలుచేసేందుకు అధికారులు తగు నివేదికలు తయారు చేయడంతోపాటు, చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం వివిధశాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆంధ్రాజాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారని, కళాశాలకు సంబంధించిన స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రా జాతీయ విద్యాపరిషత్ పరిధిలో జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఓరియంటల్ హైస్కూల్, బీఈడీ కళాశాల, ఐటీఐ, వ్యవసాయ పాలిటెక్నిక్ వంటి విద్యాసంస్థలు ప్రస్తుతం నడుస్తున్నాయని, ఈ సంస్థ దేవదాయశాఖ పరిధిలో ఉందని, కళాశాల కరస్పాండెంట్ కుటుంబరావు, ప్రిన్సిపాల్ మురళీమోహన్ వివరించారు. ఆంధ్రాజాతీయ విద్యా పరిషత్‌కు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికను తనకు అందించాలని కలెక్టర్ అన్నారు. మచిలీపట్నంలో బీసీ కమ్యూనిటీ హాలు, డ్రెయిన్‌ల సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. బందరుపోర్టు పనులను వేగవంతం చేయాలని, పనులు జరుగుతున్న తీరుపై తనకు నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో డీఆర్వో కె.చంద్రశేఖర్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ వెంకట్రావ్, బందరుపోర్టు ఈఈ కేవీకే పల్లారావు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	128, 137, 148
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 535

విద్యార్థినికి ఆర్థిక సాయం

ఉయ్యూరు : మానవత స్వచ్ఛంద సంస్థ ఉయ్యూరు శాఖ ఆధ్వర్యంలో కపిలేశ్వరపురానికి చెందిన పామర్తి హరితకు రూ. 10వేలు సాయం అందించారు. మానవత సభ్యులు కొలసాని రవికుమార్, సాకి రాజేశ్, పారుపూడి శివకృష్ణ, మహంకాళి పవన్‌ఫణి కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బోడె సహకారంతో ఈడుపుగల్లు అభివృద్ధి

ఈడుపుగల్లు (కంకిపాడు), అక్టోబరు 4 : ఈడుపుగల్లు గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎంపీపీ దేవినేని రాజాలు ఎంతగానో సహకరిస్తున్నారని ఈడుపుగల్లు సర్పంచ్ పందిపాటి ఇందిర అన్నారు. ఈడుపుగల్లులో రూ. 16 లక్షలతో చేపట్టిన ఎస్సీ కాలనీ నుంచి పునాదిపాడు రోడ్డు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు.



గన్నవరం టీడీపీ కార్యాలయంలో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.. కాకులపాడులో చిన్నారులతో కలిసి కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు చలసాని శ్రీనివాస్.. ఉంగుటూరు సెంటర్లో కేకు కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి

నిస్వార్థ ప్రజా సేవకుడు యార్లగడ్డ

- వాడవాడలా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకలు
- పెద్ద ఎత్తున టపాసులు పేల్చి, భారీ కేకులు కోసి శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు, కార్యకర్తలు

గన్నవరం/ఉంగుటూరు/ హనుమాన్‌జంక్షన్ రూరల్/ గుణదల, అక్టోబరు 4 : నీతి, నిజాయితీ విలువలున్న నేత, నిజమైన ప్రజా సేవకుడు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అని పలువురు అన్నారు. ఈనాటి రాజకీయాల్లో ఒక నూతన ఒరవడిని సృష్టిస్తున్న మంచి వ్యక్తిత్వం గల నాయకుడని పేర్కొన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకలు పలు గ్రామాల్లో ఘనంగా జరిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేకును అందరితో కలసి కట్ చేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వర రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు, గూడపాటి తులసీమోహన్, మండవ అన్వేష్, సూరం పల్లి, కేసరపల్లి సర్పంచ్‌లు ఈలప్రోలు వాసు, చేబ్రోలు లక్ష్మీ మౌనిక, దేవరపల్లి కోటేశ్వరరావు, దొంతు చిన్న, తుల్లిమిల్లి ఝాన్సీ, దేవినేని సులోచన, జూపల్లి సురేష్, తుమ్మల లక్ష్మణరావు, గొట్టిపూళ్ల వీరబాబు, మాదల సాంబశివరావు, యనమదల అజయ్, గొట్టిపూళ్ల శ్రీనాథ్ అధికారులు పూలబొకేలు అందజేసి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. అర్ధరాత్రి యార్లగడ్డ నివాసంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు బోయపాటి మురళీ కృష్ణ(బుల్లియ్య), జాస్తి ఫణిశేఖర్, కాసన్నేని రంగబాబు తదితరులు పూలబొకేలు అందజేసి కేక్ కట్ చేయించి శుభాకాం క్షలు తెలిపారు. ముస్తాబాద యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ గంజి విక్టర్‌పాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాలడుగు మల్లికార్జున రావు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమాదేవి, బోడపాటి రవికుమార్, పాలడుగు రత్నారావు, మేడేపల్లి కాంతారావు పాల్గొన్నారు.

గన్నవరం దశాదిశ మార్చి రుణం తీర్చుకుంటా: యార్లగడ్డ



హనుమాన్‌జంక్షన్‌లో టీడీపీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

హనుమాన్‌జంక్షన్ : గతంలో ఎన్నడులేని విధంగా తనకు అఖండ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ జన్మదినం సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో శుక్రవారం బాపులపాడు మండల టీడీపీ నాయకులు, అభిమానులు 50 కేజీల భారీ కేకును ఏర్పాటు చేశారు. యార్లగడ్డ కేక్ కట్ చేసి అభిమానులకు అభివాదం చేశారు. దీనికి ముందు వేలేరు అడ్డరోడ్డు వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ ఎత్తున ద్విచక్రవాహన ర్యాలీతో స్థానిక అభయాంజనేయస్వామి ఆలయానికి తోడ్కొని వచ్చారు. ఆలయంలో యార్లగడ్డ తమలపాకులతో అభయాంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయికల్యాణి, చిరుమామిళ్ల సూర్యం, గుండపనేని ఉమావరప్రసాద్, దుట్టా శివన్నారాయణ, అట్లూరి శ్రీనివాసరావు, చలమలశెట్టి రమేష్, చిన్నాల లక్ష్మీనారాయణ, వేగిరెడ్డి పాపారావు, కాకాని బాబు, వీరమాచినేని సత్యప్రసాద్, మండా రవీంద్ర, తుమ్మల అంజిబాబు, బేతాళ ప్రమీళరాణి, జనసేన వీరమహిళలు, సర్పంచ్‌లు, యార్లగడ్డకు బొకేలు, జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఉంగుటూరు సెంటర్లో ..

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకలు శుక్రవారం మండల వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉంగుటూరు సెంటర్లో టీడీపీ మండల అధ్యక్షుడు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీనాయకుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు కేక్ కట్ చేసి యార్లగడ్డకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆళ్ల హనోక్, ఆముదాపల్లి గ్రామ పార్టీనాయకులు మద్దిరామయ్య, బాపినీడు, టీడీపీ నాయకులు ఈడ్పుగంటి కృష్ణమూర్తి, చల్లగుల్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. పెదఅవుటపల్లిలో గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున టపాసులు పేల్చి, కేక్ కట్‌చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆత్కూరు, ముక్కపాడు, మానికొండ, ఇందుపల్లి, వేమండ, వెల్దిపాడు, తదితర గ్రామాల్లో టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో యార్లగడ్డ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీనాయకులు అట్లూరి రామ్‌కిరణ్, నెక్కంటి వెంకటేశ్వరరావు, ఆరికట్ల రవికుమార్, నూతక్కి బెనర్జీ, ఇందుపల్లి యోహాన్, తోట నాగభూషణం, నెక్కలపూడి వెంకటరాజమన్నార్ తదితరులు ఆయాగ్రామాల్లో బాణసంచా కాల్చి, కేక్‌లు కట్‌చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కాకులపాడు, వేలేరు, కొత్తపల్లి, బొమ్ములూరు, పెరికీడులో..

పేదలకు, రైతులకు అండగా నిలచిన ప్రజాసేవకుడు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అని చలసాని శ్రీనివాస్, వల్లూరిపల్లి నాని, అట్లూరి రాజశేఖర్, గండేపూడి నితీష్ కుమార్ తదితరులు వేర్వేరు కార్యక్రమాల్లో కొనియాడారు. కాకు లపాడు, వేలేరు, కొత్తపల్లి, బొమ్ములూరు, పెరికీడు తదితర గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పుట్టినరోజు వేడుకల సంబరాలు కోలాహ లంగా నిర్వహించారు. కాకులపాడులో చలసాని శ్రీనివాస్, తాడంకి స్వామిదాసు, తోట రంగారావు, ముది గిరి వెంకటేశ్వరరావు, నత్తా రాజ్‌కుమార్, జనసేన నాయకులు పడకల గోపి, నత్తా అబ్రహాం, తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లిలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు వల్లూరిపల్లి నాని, కోరం రాజు, అక్కినేని రవి, పొట్లూరి బెనర్జీ, షేక్ మస్తాన్‌వలి, జనసేన నాయకులు వడ్డి అశోక్, రామిశెట్టి వరప్రసాద్, సుదర్శనరాజు, శేష తదితరులు పాల్గొన్నారు. బొమ్ములూరులో గండేపూడి నితీష్‌కుమార్, తదితరులు మిఠాయిలు పంచిపెట్టారు. కమ్మవారి ఐక్యసేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పరుచూరి రామకృష్ణ, అట్లూరి రాజశేఖర్, అక్కినేని గోకుల్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రామవరప్పాడులో..

పేదలు పండుగ చేసుకుంటేనే అసలైన పండుగ అని టీడీపీ సీనియర్ నాయకులు తుపాకుల శివలీల అన్నారు. రామవరప్పాడు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామవరప్పాడు టీడీపీ అధ్యక్షుడు నబిగాని కొండ, టీడీపీ నాయకులు కొల్లా ఆనంద్, అద్దేపల్లి సాంబశివ నాగరాజు (సాంబు), బొమ్మసాని అరుణ, పట్టపు చంటి, కొంగన రవి, రామకృష్ణరాజు పాల్గొన్నారు.



రామవరప్పాడు పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న టీడీపీ మహిళా నేత టి.శివలీల

ఇసుక ఉచితంగా ఇవ్వాలి: సీపీఎం

పెనమలూరు : ఇసుక కొరతపై వామపక్ష పార్టీల రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా శుక్రవారం పోరంకి సెంటర్లో ప్రజా సంఘాల సహకారంతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ త్రిమూర్తులు, ఖాసీం, మస్తాన్‌వలి, అమరయ్య శాస్త్రి, పోతులూరి శ్రీనివాసరావు, పండమని శ్రీనివాసరావు, పుసులూరి పాతాళలక్ష్మి, లక్ష్మీనారాయణ, పెదపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులతో కలసి శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిద్దినేని ప్రసాద్, నాయకులు మస్తాన్, వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : సీపీఎం బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బాపులపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ నాగభూషణంకు వినతిపత్రం అందజేశారు.

ఉంగుటూరు : ఉంగుటూరు నాలుగురోడ్ల కూడలిలో సీపీఎం, సీఐటీయూ, భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. పిల్లి రాజారావు, టీవీ రామ్మోహనరావు, కడవకొల్లు రామరాజు, మాతంగి సంతోష్‌కుమార్, షేక్ సుభాని, పి.రవి పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పట్టువస్త్రాల సమర్పణ



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరు, అక్టోబరు 4 : జగదాంబ సమేత సోమేశ్వరస్వామికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అధికారి వీడీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు మేళ తాళాలతో ఎదురేగి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలు శిరస్సుపై పెట్టుకుని ఆలయ ప్రదక్షణ చేసి అమ్మవారికి వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. టీడీపీ నాయ కులు కుటుంబరావు, మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, కౌన్సిలర్లు పలియాల శ్రీనివాసరావు, బూరెల రమణ, జయదేవ్, అప్పల నాయుడు, నరేశ్ ఆయన వెంట పాల్గొన్నారు.

గ్రామాల స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలి

పెనమలూరు : అధికారులు వారి పరిధిలోని గ్రామాల స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అధికారులకు సూచించారు. శుక్రవారం పోరంకిలోని తన కార్యాలయంలో నియోజక పరిధిలోని వివిధ మండలాల ఎంపీడీఓలు, తహసీల్దారులు, మునిసిపల్ కమిషనర్లు, ఈవోఆర్డీలు, ఏఓలు, వివిధ అధికారులతో సమీ క్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు ఎంపీడీఓలు ప్రణ వి, అనూష, శేషగిరిరావు, తహసీల్దార్లు గోపాలకృష్ణ, భవన్నారాయణ, సురేష్‌కుమార్, మునిసిపల్ కమిషనర్లు భవానీప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా వెంకమ్మ పేరంటాలమ్మ



కోలాట బృందానికి చీరలు..

గుణదల, అక్టోబరు 4 : రామవరప్పాడులోని వెంకమ్మ పేరం టాలమ్మ ఆలయంలో గాయత్రీదేవిగా అమ్మవారు శుక్రవారం విశేష పూజలు అందు కున్నారు. ఉదయం కుంకుమ పూజ నిర్వహించారు. ఈవో పి.ప్రియాంక ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గన్నవరం: పాత గన్నవరంలోని తిరుపతమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. గూడపాటి త్రివేది, దుర్గారాణి, కంభంపాటి రాజేష్, జ్యోతి దంపతులు పూజలు చేశారు. యాదవుల రామాలయంలో వికాస్ కళాశాల కరస్పాండెంట్ ఎన్.సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రామారావు, గోపాలకృష్ణ సౌజన్యంతో ప్రత్యేక పూజలు చేశారు.

హనుమాన్‌జంక్షన్ : లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా స్థానిక జైహనుమాన్ కోలాటం భజన మండలి సభ్యులకు బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణబాబు వేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన వస్త్రాలు బహుకరించారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : రంగన్నగూడెంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాయత్రీదేవి అలంకరణలోని అమ్మవారికి సర్పంచ్ కసుకుర్తి రంగామణి, అర్జునరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెనమలూరు : పోరంకి శ్రీనివాసనగర్‌లోని శ్రీషిరిడీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శుక్రవారం గాయత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించారు.


కంకిపాడు : కంకిపాడు శివాలయంలో అమ్మవారు భక్తులకు లక్ష్మీ దేవిగా దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ చైర్మన్ దివి రోహిణి, వైస్ చైర్మన్ పులి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఉయ్యూరు : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని శ్రీజగదాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం బాలా త్రిపురసుందరిగా అమ్మవారిని అలంకరించారు.

సబ్ స్టేషన్ వద్ద నాయుడుపేట గ్రామస్థుల ఆందోళన

కోడూరు, అక్టోబరు 4 : పది రోజులుగా రాత్రి వేళలో విద్యుత్ కోత విధిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాయుడుపేట గ్రామస్థులు శుక్రవారం రాత్రి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. సమస్యను పరిష్కరించేంత వరకు ఆందోళన ఆపేది లేదని స్పష్టం చేశారు. సబ్ స్టేషన్ ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి సర్ది చెప్పటంతో ఆందోళన విరమించారు.





ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ/చిట్టినగర్)

గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి భక్తులు శుక్రవారం ఆలయానికి పోటెత్తారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో విజయవాడతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

మెట్ల మార్గంలో భక్తుల రద్దీ

రాజగోపురం మెట్ల వైపు నుంచి వెళ్లే మార్గంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్నట్టుండి ఇక్కడ భక్తుల రద్దీ పెరుగుతోంది. ఆలయానికి పక్కన క్యూలైన్ల బారికేడ్లు ఉన్నాయి. కుంకుమార్చనల్లో పాల్గొన్న ఉభయదాతలను పూజల అనంతరం ఈ బారికేడ్ల మార్గంలో దర్శనానికి పంపుతారు. వాళ్లంతా ఆలయానికి వెనుక ఉన్న క్యూలో నుంచి దర్శనానికి వెళ్తారు. దీనికి పక్కనే ఈవో కార్యాలయం ఉంది. రాజగోపురం నుంచి మెట్లు దిగితే ఈవో కార్యాలయం వద్ద ఉన్న ద్వారానికి చేరుకుంటారు. ఈ గేటు నుంచి కొంతమంది భక్తులు ఉభయదాతలు ఉన్న క్యూలో కలుస్తున్నారు. ఇది కాకుండా పూజల్లో పాల్గొనే ఉభయదాతలను పూజలు నిర్వహించే మహామండపంలోని ఆరో అంతస్తుకు పంపడానికి రాజగోపురం వద్ద ఒక మార్గం ఉంది. ఇందులో నుంచి వెళ్లే వారు దర్శనానికి వెళ్లే ఉభయదాతల క్యూలో కలుస్తారు. అమ్మవారిని దర్శించుకుని బయటకు వచ్చిన తర్వాత శివాలయం వైపునకు వెళ్లాల్సిన కొంతమంది భక్తులు కుడి వైపునకు తిరిగి ఆలయం పక్క నుంచి రాజగోపురం వైపునకు వస్తున్నారు. దర్శనానికి వెళ్లాల్సిన భక్తులు ముందుకు కదల్లేక, బయటకు రావాల్సిన వారు రాలేక అక్కడే ఆగిపోతున్నారు. దీంతో ఇక్కడ రద్దీ ఎక్కువగా కనిపించి గందరగోళ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రద్దీని నియంత్రించలేక అక్కడి సిబ్బంది గేట్లు మూసివేస్తున్నారు.

దుర్గమ్మ సేవలో ప్రముఖులు



వన్‌టౌన్ : దసరా మహోత్సవాలలో భాగంగా గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మను శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరనాథ్, మంత్రి టీజీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.



ఉచిత క్యూలో మంత్రి రవీంద్ర

చిట్టినగర్ : ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఉచిత దర్శన మార్గంలో శుక్రవారం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయన వినాయకుడి ఆలయం నుంచి ఉచిత క్యూలో కాలినడక ఇంద్రకీలాద్రిపైకి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ అధికారులకు ఆయన అమ్మవారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ మంత్రి మాట్లాడారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. క్యూలో వస్తున్నప్పుడు ఏర్పాట్లపై భక్తులను ఆరా తీశారు. భక్తులకు సేవ చేస్తున్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల వలంటీర్లను అభినందించారు.

రెండోరోజు ఆదాయం రూ.38.22 లక్షలు

వన్‌టౌన్ : దసరా ఉత్సవాల సందర్భంగా రెండోరోజు శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు రూ.38,22,105లు ఆదాయం వచ్చినట్టు ఈవో కేఎస్ రామారావు తెలిపారు. రూ.500 (3,117) టిక్కెట్ల ద్వారా రూ.15,08,500లు, రూ.300 (1,577) టిక్కెట్లు.. రూ.4,73,100లు, రూ.100 (3,724) టిక్కెట్లు.. రూ.3,72,400లు వచ్చినట్టు తెలిపారు. లడ్డూ ప్రసాద విక్రయాలు రూ.15 (12,425) 1,86,375లు, ఆరులడ్లు ప్యాకింగ్ రూ.100 (10,503) రూ.10,50,300లు, కుంకుమార్చన పూజ రూ.3000లు (4టిక్కెట్ల) రూ.12,000లు, కుంకుమార్చన రూ.5,000 (3) రూ.15,000 లు వచ్చినట్టు తెలిపారు. చండీ హోమం రూ.4వేలు (8టిక్కెట్ల) రూ.32వేలు, శ్రీచక్ర నవావరణార్చన రూ.3వేలు (27 టిక్కెట్ల) రూ.81,000లు, ఫోటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.3,190లు, తలనీలాలు రూ.40లు (2,206 టిక్కెట్ల) రూ.88,240లు లభించినట్టు ప్రకటనలో తెలిపారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం : ఎస్పీ

మచిలీపట్నం,అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : సివిల్, ఏఆర్ పోలీసులు, హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తానని ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏఆర్, హోం గార్డుల దర్బార్ నిర్వహించారు. ఏఆర్ సిబ్బంది నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఒక్కొక్కరిగా సిబ్బంది మాట్లాడి ఇబ్బందులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించే విషయంలో అన్ని విభాగాల సిబ్బంది విరామం లేకుండా పనిచేస్తున్నారని, ఇదే ఒరవడిని కొనసాగించాలని అన్నారు. సిబ్బంది ఆరోగ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, తరచూ హెల్త్‌చెకప్‌లు చేయించుకోవాలన్నారు. సిబ్బంది జీతం నుంచి కొంత మొత్తం ఆరోగ్య భద్రత నిధికి జమ అవుతుందని, ఎవరికైనా ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే ఈ నిధి నుంచి వైద్య సేవలు నిమిత్తం నగదును ఇస్తామని తెలిపారు. అందరూ సక్రమంగా పనిచేసి జిల్లా పోలీస్ విభాగానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఏఆర్ ఏఎస్పీ ఎస్‌వీడీ ప్రసాద్, పరేడ్ కమాండర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి హామీల అమలుకు చర్యలు తీసుకోండి : కలెక్టర్ ఆదేశం

మచిలీపట్నం,అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు మచిలీపట్నం పర్యటనకు వచ్చిన సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసేందుకు అధికారులు తగు నివేదికలు తయారు చేయడంతోపాటు, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం వివిధశాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆంధ్రాజాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారని, కళాశాలకు సంబంధించిన స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రా జాతీయ విద్యాపరిషత్ పరిధిలో జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఓరియంటల్ హైస్కూల్, బీఈడీకళాశాల, ఐటీఐ, వ్యవసాయపాలిటెక్నిక్ వంటి విద్యాసంస్థలు ప్రస్తుతం నడుస్తున్నాయని, ఈసంస్థ దేవాదాయశాఖ పరిధిలో ఉందని, కళాశాల కరస్పాండెంట్ కుటుంబరావు, ప్రిన్సిపాల్ మురళీమోహన్ వివరించారు. ఆంధ్రాజాతీయ విద్యాపరిషత్‌కు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికను తనకు అందించాలని కలెక్టర్ అన్నారు. మచిలీపట్నంలో బీసీ కమ్యునిటిహాలు, డ్రెయిన్‌ల సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. బందరుపోర్టు పనులను వేగవంతం చేయాలని, పనులు జరుగుతున్న తీరుపై తనకు నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో కే చంద్రశేఖర్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ బాపిరాజు, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ వెంకట్రావ్, బందరుపోర్టు ఈఈ కేవీకే పల్లారావు పాల్గొన్నారు.



ప్రయాణికులు.. కార్మికులు.. నా రెండు కళ్లు

(7వ పేజీ తరువాయి)

మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఆర్టీసీ రోజుకు 35 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. ఈ సంస్థను నష్టాల నుంచి బయటవేసేందుకు ప్రయత్నం చేస్తాను. వర్షం వస్తే ముంపునకు గురయ్యే బందరు బస్టాండ్ అభివృద్ధి చేస్తాం. తాను ఎంపీగా ఉన్నప్పుడు తన నిధుల నుంచి రూ.20 లక్షలతో బస్టాండ్‌లో వైఫై సౌకర్యం కల్పించాను. మెరక చేసేందుకు మరో రూ.10 లక్షలు ఇచ్చాను.' అని కొనకళ్ల తెలిపారు. కొన్ని ఆర్టీసీ డిపోలు శిథిలావస్థకు చేరిన అంశంపై 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. డిపోల్లో ప్రయాణికులకు కావాల్సిన వస్తువులు విక్రయించేందుకు ప్రయత్నిస్తామన్నారు.

కార్మిక సంఘాలతో జేఏసీ

'ఇప్పటికే కొన్ని డిపోల్లో దూరప్రాంత ప్రయాణికులకు విశ్రాంతి గదులున్నాయి. వాటిని మరింత మెరుగుపరుస్తాం. విధి నిర్వహణలో మృతిచెందిన కార్మికుల బిడ్డలకు కారుణ్య నియామకాలు కల్పించే అంశంపై సముచిత నిర్ణయం తీసుకుంటాం. తొలుత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ఆర్టీసీ బాగోగులపై చర్చిస్తాం. వివిధ కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తాం.' అని కొనకళ్ల స్పష్టం చేశారు.

పటిష్టంగా డయల్ యువర్ డీఎం

'ప్రయాణికులు తమ సమస్యలు చెప్పుకొనేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని మరింత చేరువగా తీసుకెళ్తాం. 'ఆర్టీసీ ప్రజల సంస్థ, ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం..' అనేదే మా నినాదం. నేను ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి చంద్రబాబు ఈ పదవి ఇచ్చారు. బాధ్యతగా దీనిని నెరవేరుస్తాను. నాలుగు జోన్లలో పర్యటించి ఆయా జోన్లలో ఉండే సమస్యలను తెలుసుకుంటాను. ఆర్టీసీ ప్రధాన కార్యాలయం మచిలీపట్నానికి చాలా దగ్గర్లో ఉండటం వల్ల అందరికీ అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తా. అధికారులు, ప్రయాణికులు, రిటైర్డ్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకుని ఆర్టీసీని నష్టాల నుంచి బయటకు తెచ్చేందుకు ప్రయత్నిస్తా. ఉద్యోగులు, విద్యార్థులకు ఆర్టీసీ సర్వీసులు అందుబాటులో ఉండేలా చేస్తా. యాత్రికులు, పెళ్లిళ్ల వంటి వేడుకలకు ప్రత్యేక సర్వీసులు అందిస్తా. ఎవరికి ఏ సమస్య ఉన్నా నేరుగా తనతో మాట్లాడవచ్చు.' అని కొనకళ్ల స్పష్టం చేశారు.



కాంట్రాక్టు అధ్యాపకుల తిరుగుబాట

(7వ పేజీ తరువాయి)

అమలుచేస్తూ తమకు 2022, జూలై నుంచి రావాల్సిన ఇంక్రిమెంట్‌ను ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలపై రిజిస్ట్రార్ శోభన్‌బాబును కలిశామని, గంటల తరబడి తన చాంబరులో నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించకుంటే ఈ నెల 15 నుంచి సమ్మెబాట పడతామని వారు తెలిపారు. స్పందించిన వీసీ.. ప్రస్తుతం రిజిస్ట్రార్ సెలవులో ఉన్నారని, ఆయన వచ్చాక అన్ని అంశాలపై చర్చించి, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళనను విరమించారు.

కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మార్పు

వర్శిటీలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌ను ఈనెల 3న మార్చారు. ఇప్పటివరకు కిరణ్‌కుమార్ అనే ప్రొఫెసర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా వ్యవహరించారు. రిజిస్ట్రార్‌కు, ఆయనకు మధ్య విభేదాలు రావడంతో కిరణ్‌ను బాధ్యతల నుంచి తప్పించినట్లు అధ్యాపకులు చెబుతున్నారు. మరో అధ్యాపకుడిని ఆగమేఘాలపై నియమించడం వెనుక ఏదో మతలబు ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇల్లు, చావిడి దగ్ధం

కోడూరు : నక్కవానిదారి గ్రామం లో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పచ్చా వీరబాబు గృహం, చావడి పూర్తిగా దగ్ధమయ్యాయి. గృహోపకరణాలు, విలువైన డాక్యుమెంట్లు, ద్విచక్ర వాహనం, రెండు సైకిళ్లు పూర్తిగా కాలిపోయాయి. పశువులు తీవ్రంగా గాయపడ్డాయి అవనిగడ్డ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు రూ.2.50 లక్షల వరకు నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : వెనిగండ్ల



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న వెనిగండ్ల

గుడివాడ రూరల్ : నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. దొండపాడు గ్రామంలో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఆయన పర్యటించారు. రూ.42.75 లక్షలతో 11 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో విష్ణు ప్రసాద్, సర్పంచ్ సురేఖ, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళీ, రాజేంద్ర ప్రసాద్, వెంకటరత్నం, వీరబసవయ్య, కుటుంబరావు, మెరుగుమాల శ్రీనివాసరావు, రాజారావు, బుజ్జిబాబు, గుడివాడ శ్రీను, ముక్తినేని వెంకటేశ్వరరావు, లింగం శివరావు, మేడేపల్లి భూషణం, బాబ్జి, బడుగు రాము, కటారి శ్రీను, పవన్ పాల్గొన్నారు.



ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 4 : ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.పోలినాయుడు, మాజేటి శ్రీనివాసరావు, బి. సుబ్రహ్మణ్యం, సిహెచ్. జయరావు, పాల్గొన్నారు. **చల్లపల్లి :** ఉచిత ఇసుక పథకాన్ని పటిష్టంగా చేసి ఉపాధి కల్పించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీటీ శ్రీలత, ఆర్ఐ కృష్ణమోహన్‌లకు అందించారు. కరీముల్లా, బళ్లా వెంకటేశ్వరరావు, ప్రభు, దానయ్య, వెనిగళ్ల వసంతరావు, రామకృష్ణ, నాగేశ్వరరావు, బొందలపాటి నరేంద్ర, వై.శివయ్య పాల్గొన్నారు. **కూచిపూడి :** ఉచిత ఇసుక విధానం అమలు చేయాలంటూ సీపీఎం, భవన నిర్మాణ కార్మికులు కూచిపూడిలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. శీలం నారాయణరావు, సిహెచ్.సుబ్రహ్మణ్యం, ఏనుగ శ్రీనివాసరావు, రాజశేఖర్, వేణుబాబు, గోపి, పాండురంగారావు, నాగరాజు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు



వేణుగోపాలస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా సీతారామ్

గుడ్లవల్లేరు : రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా వల్లభనేని సీతారామ్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. దేవదాయ శాఖ తనిఖీ అధికారి సీతారామ్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. వల్లభనేని బాబూరావు, వల్లభనేని బాబూరావు, పోలవరపు రాజశ్రీ, వల్లభనేని లక్ష్మణరావు,పోలవరపు సీతారామయ్య, పొట్లూరి రవికుమార్ , దేవాలయ ఈఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ మెకానిక్ అనుమానాస్పద మృతి

నాగాయలంక : నాగాయలంకకు చెందిన సైకిల్ మెకానిక్ ఆలపర్తి దుర్గా ప్రభాకర్‌రావు (62) శ్రీరామపాదక్షేత్రం పుష్కరఘాట్‌లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. భార్య శివకుమారి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై కె.రాజేష్ తెలిపారు.





బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	128, 137, 148
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.535

ఆలపాటి విజయానికి కృషి చేయాలి

ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పిలుపు

పామర్రు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గెలుపే లక్ష్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాప్రతినిధులు పని చేయాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే వర్లకు మార్‌రాజా పిలుపు నిచ్చారు. పాలశీతల కేంద్రం మందిరంలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా) పరిచయ కార్యక్రమం నిర్వహించారు. నరేష్, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరిపల్లి గణేష్, ఇందిర, లక్ష్మీదాస్, శంకర్‌బాబు పాల్గొన్నారు.


యాసం చిట్టిబాబును పరామర్శిస్తున్న కొనకళ్ల

యాసం చిట్టిబాబుకు పరామర్శ

అవనిగడ్డ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండల టీడీపీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబును ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మహిళా కమిటీ నేతలు చిట్టిబాబును పరామర్శించారు.











